ఇసుక ట్రాక్టర్లతో ట్రాఫిక్ తిప్పలు!

- నల్లగొండ పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద అస్తవ్యస్తంగా ట్రాక్టర్ల నిలిపివేత
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, వాహనదారులు

నల్లగొండ రూరల్ : ఇసుక ట్రాక్టర్లు రోడ్లపై నిలిపి ఉంచడంతో ఇతర వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రతిరోజు పట్టణంలోని దేవరకొండ రోడ్డు వైఎస్సార్ సర్కిల్ వద్ద ఇసుక ట్రాక్టర్లు ఎటూ కిలోమీటర్ దూరం రోడ్డుపై పార్కింగ్ చేయడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు ఫోన్ మాట్లాడుతూ యూటర్న్ తీసుకోవడంతో వెనుక నుంచి వచ్చే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇసుక ట్రాక్టర్లను రోడ్డపై అడ్డగోలుగా పార్కింగ్ చేయడం వల్ల పాఠశాల సమయంలో, ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్తున్న సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇసుకను లబ్ధిదారుడి ఇంటికి చేరవేయకుండా బ్రోకర్ల కోసం ట్రాక్టర్ డ్రైవర్లు రోడ్లపైన నిలిపి బేరసారాలు చేస్తున్నారు. ఇసుక ఆన్‌లైన్‌లో బుక్ చేసిన యజమాని ఇంటికి లోకేషన్ ఆధారంగా ఇసుక చేర్చాల్సి ఉంటుంది. అయితే దళారులు ఇసుకను ఏదో ఒక అడ్రస్ పెట్టి ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేస్తున్నారు. రోడ్డుపై ఇసుక ట్రాక్టర్లను నిలిపి ఆన్‌లైన్ కంటే అదనంగా రూ.300 కమీషన్ మాట్లాడుకుని బిల్డర్లకు, ఇల్లు నిర్మించుకునే వారికి ఇసుక చేరవేస్తున్నారు. గంటల కొద్ది రోడ్డుపై ట్రాక్టర్లు నిలపడంతో దుకాణాల యజమానులు సైతం ఇబ్బంది పడుతున్నారు.


వైఎస్సార్ సర్కిల్ వద్ద రోడ్డుపై అడ్డగోలుగా నిలిపిన ఇసుక ట్రాక్టర్లు

రోడ్లపై బారులు..

ఇసుక ట్రాక్టర్లు దేవరకొండ రోడ్డుపై బారులుదీరడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు రోడ్డుపై ట్రాక్టర్లు నిలుపుతున్నారు. మెయిన్ రోడ్డుపై ట్రాక్టర్లు నిలుపుతుండడంతో ఇతర వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఇసుక ట్రాక్టర్లు రోడ్డు వెంట వస్తున్న సమయంలో గాలికి ఇసుక లేచి వెనుక వస్తున్న వాహనదారుల కళ్లల్లో పడుతోంది. ఇసుక ట్రాక్టర్లకు నిర్దిష్ట సమయం కేటాయించి రోడ్లపై ట్రాక్టర్లు నిలపకుండా తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

రోడ్లపై నిలిపితే జరిమానా విధిస్తాం



ఇసుక ట్రాక్టర్లు రోడ్లపై నిలిపితే జరిమానా విధిస్తాం. ఆన్‌లైన్ బుకింగ్ సమయంలో ఇచ్చిన లోకేషన్ ఆధారంగా కేటాయించిన సమయానికి యజమాని ఇంటికి ఇసుక తీసుకెళ్లాలి. ఎక్కువ జరిమానాలు ఉంటే ట్రాక్టర్ సీజ్ చేస్తాం.

– శ్రీనివాస్, ట్రాఫిక్ సీఐ, నల్లగొండ

నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి



రోడ్లపై ట్రాక్టర్లు పార్కింగ్ చేయడం, సడన్‌గా మలపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడంతో ఇతర వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. పాఠశాలకు, ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లే సమయాల్లో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. పోలీసులు సరైన చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారు.

– అనిల్, ఎం. దుప్పలపల్లి

విద్యుత్ సమస్యలు లేకుండా చూడండి

నార్కట్‌పల్లి : వర్షాకాలంలో నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సూచించారు. నార్కట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల విద్యుత్ శాఖ అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు తెలియజేసిన సమస్యలపై క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక అందజేయాలన్నారు. విద్యుత్ మరమ్మతుల కోసం సరఫరా నిలిపివేసినట్లయితే ముందుగానే ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఏడీఈలు శ్రీకాంత్, సత్యనారాయణ, ఏఈలు చంద్రశేఖర్, నర్సింహ, రవీందర్‌రెడ్డి, కుమార్, సాయి, గణేశ్, గ్యాబియర్‌లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నార్కట్‌పల్లి పట్టణంలో నూతనంగా జూనియర్ కళాశాల, కళాశాల విద్యార్థులకు హాస్టల్ వసతి మంజూరుకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కృషి చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే చిత్రపటానికి బీఆర్‌ఎస్ యూత్ నాయకులు పాలభిషేకం చేశారు. యూత్ అధ్యక్షుడు నడింపల్లి మహేష్‌యాదవ్, పుల్లెంల వెంకట్, నడింపల్లి నరేష్, శాంతిరెడ్డి, ఎన్నపెల్లి శశిధర్ రెడ్డి, వడ్డేపల్లి నాగరాజు, మంద రవి, హేమంత్, అజయ్, జట్టి వెంకన్న, సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ఎస్సీలందరికీ దళితబంధు ఇవ్వాలి

నల్లగొండ టూటౌన్ : రాష్ట్రంలో అర్హులైన ఎస్సీలందరికీ దళితబంధు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెల్లి చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి క్రాంతికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పదాధికారుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. దళితబంధు అమలులో విధివిధానాలు లేకుండా లోపాభూయిష్టంగా ఉందని, అర్హులైన వారికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఆగస్టు 2,3 వ తేదీల్లో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఎంపీడీఓలకు, 4, 5 తేదీల్లో ఆర్డీఓలకు వినతి పత్రాలు అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్, కొమ్ము వెంకటయ్య, పరంగి శ్యాం, రాందాస్, గోపాల్, ఆంజనేయులు, రాజు, వెంకటేశ్వర్లు, దేవేందర్, రమణమ్మ పాల్గొన్నారు.

సర్వారం గ్రామస్తుల ధర్నా

రామగిరి(నల్లగొండ) : సర్వారం గ్రామంలోని దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని ఆ గ్రామంలోని దళితులు సోమవారం నల్లగొండ కలెక్టరేట్, తిప్పర్తి ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 130 దళిత కుటుంబాలు ఉండగా కేవలం 6 కుటుంబాలకు మాత్రమే దళితబంధు ఇచ్చారన్నారు. అందరూ కూడా పేద కుటుంబాలకు చెందిన వారేనని, వ్యవసాయం చేసుకోవడానికి భూమి లేక ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, ఎంపీడీఓ మహేందర్‌కు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపకంటి సతీష్, దారమల్ల రామ్‌ప్రసాద్, దారమల్ల సైదులు, ప్రభాకర్, మస్తాన్, రవి, జానయ్య, శివ, మంజుల, నాగలక్ష్మి, సరిత, రమణమ్మ, లింగయ్య, చంటి, జనార్దన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట కార్మికుల నిరసన


నిరసన తెలుపుతున్న కార్మికులు

నల్లగొండ టూటౌన్ : జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ, హాస్టల్‌లో పని చేస్తున్న సెక్యూరిటీ, శానిటేషన్ కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్కే. జమీర్, ఎండీ. జకీర్, అండాలు, శ్రీనివాస్, విజయ, ఉమ, రేణుక, కవిత, చంద్రమ్మ, కోటేశ్వరి, సీతా, లక్ష్మి, శిల్ప, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్లను రెగ్యులరైజ్ చేయాలి

నల్లగొండ టూటౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని కోరుతూ స్వీపర్ల యూనియన్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే దీక్షల భాగంగా సోమవారం 33 వ రోజు కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, దండెంపల్లి సత్తయ్య, యూనియన్ జిల్లా అధ్యక్షుడు పనస నరసింహగౌడ్, ఎండీ. హనీఫ్, పూలమ్మ, ఎల్లయ్య, లింగయ్య, వెంకటనారాయణ, సోమలింగయ్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నకిరేకల్ : ఈ నెల 6న నల్లగొండలో నిర్వహించనున్న బీసీ సింహ గర్జనను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సభకు సంబంధించిన ప్రచార పోస్టర్లను నకిరేకల్‌లోని పద్మశాలి భవన్‌లో సోమవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిరుగుడు రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మునాస ప్రసన్న, వెంకటరమణ, యాదగిరి, సదానందం, దుస్స సత్యనారాయణ, మల్లయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడికి చేయూత

చిట్యాల : పట్టణంలోని ముషం లక్ష్మీనారాయణ కుమారుడు కార్తీక్(16) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో లక్ష్మీనారాయణతో కలిసి చిట్యాల పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 1998–99 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదువుకున్న విద్యార్థులు రూ.22,600 సేకరించి సోమవారం లక్ష్మీనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జెరిపోతుల సత్యనారాయణ, బడుగు కిరణ్‌కుమార్, పోలాస కన్నయ్యాచారి, మాస నరేష్, పాటి ఉపేందర్‌రెడ్డి, అబ్దుల్ ఖాసీం పాల్గొన్నారు.


నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

మునుగోడు : పండ్ల తోటలు పెట్టాలనుకునే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కర్నాటి స్వామి అన్నారు. సోమవారం మునుగోడు రైతు వేదికలో పండ్ల తోటల పెంపకంపై రైతులకు ఈజీఎస్ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులకు ఒక రూపాయి ఖర్చులేకుండా ప్రభుత్వమే గుంతలు తవ్వించి మొక్కలు ఇస్తోందన్నారు. ఇతర రైతులు లక్షకు రూ.10వేల చొప్పున వాటాధనం చెల్లిస్తే మిగిలిన డబ్బులు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఆర్.భాస్కర్‌గౌడ్, ఉద్యావన శాఖ అధికారి శ్వేత, ఎంపీఓ సుమతల, ఏపీఓ శ్రీనయ్య, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ స్వామి

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి


కలెక్టర్‌కు ఆవుదూడ బొమ్మ అందజేస్తున్న గోపాలమిత్ర యూనియన్ ప్రతినిధులు

నల్లగొండ : నల్లగొండ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్.వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మున్సిపాలిటీ, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్, ఎస్‌పీడీసీఎల్ అధికారులతో మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నల్లగొండ మున్సిపాలిటీ ప్రారంభమైన నాటి స్థితిగతులు, ప్రస్తుత జనాభా, పట్టణ పరిధి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా వివరాలను తెలుసుకున్నారు. నుడా ఏర్పడిన తర్వాత జరిగిన పనుల వివరాలను తనకు పంపించాలని అధికారులను కోరారు. నల్లగొండ పట్టణ సుందరీకరణలో భాగంగా చేస్తున్న పనులు ప్రగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ 2023 నాటికి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలన్నారు. వర్షాలు వస్తున్నందున పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. ఐటీ టవర్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీలో ఎన్ని పనులు జరిగాయి, ఎంత బడ్జెట్ కేటాయించారు అనే వివరాలు నివేదిక రూపంలో అందించాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమణాచారి, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతులు

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని కేశరాజుపల్లిలో అర్హులైన దళితులకు దళిత బంధు ఇవ్వాలని కోరుతూ పలువురు దళితులు సోమవారం కలెక్టర్ కర్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. పేదలు, భర్త చనిపోయి ఇద్దరు, ముగ్గురు ఆడపిల్లలు ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జనేష్, బి. లక్ష్మి, శ్రీను పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి స్థలం కేటాయించాలని..

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలో వృద్ధాశ్రమం నిర్మించడానికి స్థలం కేటాయించాలని కోరుతూ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సోమవారం కలెక్టర్ కర్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల మల్లికార్జున్, సుదర్శన్‌రెడ్డి, అశోక్, శ్రీనివాసరెడ్డి, ఓంకార్, దేవేందర్‌రెడ్డి, కాశయ్య, శ్యాంసుందర్ ఉన్నారు.

ఎన్టీఆర్ సర్కిల్ ఏర్పాటు చేయాలని..

నల్లగొండ రూరల్ : నల్లగొండ పట్టణంలో అన్ని విగ్రహాల తరహాలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టర్‌కు టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. విగ్రహం వద్ద సరైన మెట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

కలెక్టర్‌ను కలిసిన గోపాలమిత్రలు

నల్లగొండ : గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కర్ణన్‌ను కలిసి ఆవు, దూడ బొమ్మ అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శంభులింగం, రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాదగిరి, సభ్యులు నర్సింహులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఇంటింటికీ మొక్కల పంపిణీ

నల్లగొండ టూటౌన్ : హరితహారం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు వినాయక హౌజింగ్‌బోర్డు కాలనీలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు కంకణాల నాగిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది మాట్లాడుతూ పంపిణీ చేసిన మొక్కలను కాలనీవాసులు ఇంటి ఆవరణతో పాటు పరిసరాల్లో నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు స్పెషల్ ఆఫీసర్ పృథ్వి, జవాన్ యాదయ్య, ఆర్పీలు క్రాంతి, మమత, నూర్జహాన్, కాలనీ వాసులు వంశీ, శ్రీనివాస్, సుమన్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కేతేపల్లి : మండల కేంద్రానికి చెందిన పసల ఆరోగ్యం అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. సోమవారం కాంగ్రెస్ నాయకుడు వేదాసు శ్రీధర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, ఎండీ.యూసుఫ్‌జానీ, జలంధర్‌రెడ్డి, రాజు, ముత్తయ్య, ముద్దం విజయ్ పాల్గొన్నారు.

ఆర్డీఓకు వినతి

నల్లగొండ : అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అలుగుబెల్లి పాపిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఇరుగు శ్రీరామ్, జిల్లా ప్రచార కార్యదర్శి విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి శ్రీరామ్ నాయక్, వెంకట్ రెడ్డి, జనార్దన్ పాల్గొన్నారు.

గొర్రెల పెంపకందారుల సొసైటీ ఎన్నిక

శాలిగౌరారం : మండలంలోని ఊట్కూరు గ్రామంలో శివగంగా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగింది. 7 డైరెక్టర్ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు నలుగురు, ముగ్గురు స్వతంత్రులు గెలిచారు. డీసీసీబీ ఆడిటర్ సురేష్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శుల ఎన్నిక మంగళవారం నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

సొంత జిల్లాలోనే పరీక్షలు నిర్వహించాలి

నల్లగొండ టౌన్ : గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల ఎంపిక కోసం నిర్వహించే పరీక్షలను అభ్యర్థుల సొంత జిల్లాలోనే నిర్వహించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నూనె సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక శ్రామిక భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇందూరు మధు, చందన, మనిషా, వీరేష్, నర్సింహ పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలి

మర్రిగూడ : రైతులకు రూ.లక్ష రుణమాఫీ ఏకకాలంలో అమలు చేయాలని కోరుతూ గిరిజన విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మెగావత్ చందునాయక్ సోమవారం తహసీల్దార్ దేవులపల్లి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకరాచారి, కాశీ, రంజాన్, యాదయ్య పాల్గొన్నారు.

శాంతియుత ర్యాలీ

మర్రిగూడ : మణిపూర్‌లో మహిళలపై అత్యాచారానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో సోమవారం క్రైస్తవులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. పాస్టర్స్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు రెవరెన్ బి.కృపాదానం సీపీఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టౌన్ : ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేఎస్‌రెడ్డి, మల్లెపల్లి ఆదిరెడ్డి, పల్లా దేవేందర్‌రెడ్డి, చినపాక లక్ష్మీనారాయణ, బి.గణేష్, ఎల్‌శ్రవణ్‌కుమార్ బొల్లురి నర్సింహ, కె.నర్సింహ, రమా, వెంకటేశ్వర్లు, వెంకటేశ్, లెనిన్, శ్యాంసుందర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శ్రీనునాయక్

మర్రిగూడ : మండలంలోని సరంపేటతండాకు చెందిన రమావత్ శ్రీనునాయక్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శ్రీనునాయక్‌కు కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ జాతీయ వైస్ చైర్మన్ బెల్లయ్యానాయక్ నియామకపత్రాన్ని అందజేశారు.

కొనసాగుతున్న సమ్మె

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని మండల కేంద్రాల్లో పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారం కొనసాగింది. కార్మికులు వినూత్న రీతిలో సమ్మె కొనసాగించారు. -సాక్షి నెట్‌వర్క్


నార్కట్‌పల్లి : గుండు గీయించుకుంటున్న షకీల్

నీలగిరి పట్టణ సమగ్రాభివృద్ధే ధ్యేయం

- మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణ సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం నీలగిరి మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశం కార్యాలయంలోని సమావేశ మందిరంలో చైర్మన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పర్యటన ఈ నెలాఖరులో ఉండే అవకాశం ఉందని, పర్యటన సందర్భంగా వార్డుల అభివృద్ధికి నిధులు ప్రకటించనున్నట్లు తెలిపారు. వార్డుకు రూ. కోటి చొప్పున రూ.50 కోట్లు ఇస్తానని ఇటీవల ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి సీఎం హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తి కావొస్తున్నాయని, మిర్యాలగూడ రోడ్డులో పనులు నడుస్తున్నాయని, పానగల్ ఫ్లెఓవర్, ఐటీ హబ్ పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారని అన్నారు. భారీ వర్షాలు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు రాకుండా 24 గంటల పాటు అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలో శునకాల సమస్య జఠిలంగా ఉందని, సంతాన రహిత ఆపరేషన్లు చేసినా శునకాల సంఖ్య తగ్గలేదని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కాలనీల్లో వీధి లైట్లు వెలగడం లేదని, శివారు ప్రాంతాల్లో మట్టి రోడ్ల మరమ్మతుల కోసం అధికారులు అంచనాలు తయారు చేయాలని కోరారు. తాగునీటి సరఫరాపై ఫిట్టర్లు లీకేజీలు లేకున్నా ఖర్చులు చూపుతున్నారని, దీనిపై అధికారులు దృష్టి సారించాలని కౌన్సిలర్లు కోరారు. పలు వార్డుల్లో ఉన్న శ్మశానవాటికల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని, నీరు, కరెంట్, బాత్ రూంలు నిర్మాణానికి అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్లు లేవనెత్తిన పలు సమస్యలకు మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి సమాధానాలు చెప్పారు. అనంతరం ఎజెండా ఆమోదిస్తున్నట్లు చైర్మన్ మందడి సైదిరెడ్డి ప్రకటించారు. మున్సిపల్ ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, అధికారులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్మన్ మందడి సైదిరెడ్డి

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి


చండూరు : క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి

చండూరు : విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తనయుడు కూసుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చండూరులో సోమవారం ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డితో కలిసి కూసుకుంట్ల ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేసి మాట్లాడారు. ఎంపీపీ పల్లె కళ్యాణి, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళవెంకన్న, కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, కొన్‌రెడ్డి యాదయ్య, బీఆర్‌ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, భూతరాజు దశరథ, ఉజ్జిని అనిల్ రావు, బొడ్డు సతీష్, భూతరాజు వెంకన్న, ఇరిగి రామకృష్ణ దశరథ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చండూరు మండలంలోని 41 మందికి మంజూరైన రూ.15 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం ఆయన చండూరులో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కళ్యాణి, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, కౌన్సిలర్లు తోకల వెంకన్న, కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, అనిల్ రావు, బొమ్మరబోయిన వెంకన్న, దశరథ తదితరులు ఉన్నారు.

మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని వినతి

మునుగోడు : దళిత బంధు పథకంలో మాల కులస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ ఆ సంఘం నాయకులు సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఇప్పటి వరకు దళిత బంధు మాలలకు ఇవ్వకుండా మాదిగలకు అధికంగా అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు శిరగమళ్ల కిశోర్, చలిచీమల యాదయ్య, జంగిలి నాగరాజు, ముచ్చపోతుల నర్సింహ, బెల్లం శివరాజు, సంకు యాదగిరి, ఈద పవన్, వడ్డేపల్లి శంకర్, శంకర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలలో పోషకాలు అధికం

రామగిరి(నల్లగొండ) : తల్లి పాలలో అధిక పోషకాలు ఉంటాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.ఉపేంద్రమ్మ అన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం తిప్పర్తి మండలంలోని కంకణాలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు ముర్రుపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుంచి 7 వరకు జరిగే తల్లి పాల వారోత్సవాల్లో తల్లిపాల ప్రాముఖ్యతపై అంగన్‌వాడీ సిబ్బంది అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం పజ్జూరు సెక్టార్ 24 సెంటర్ల అంగన్‌వాడీ టీచర్లకు తల్లిపాల వారోత్సవాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాశం సునంద, నాగలక్ష్మి, ప్రమీల, రజితేశ్వరీ, సావిత్రమ్మ, శైలజ, వెంకటమ్మ, రామేశ్వరి, సునిత, ఇమామ్‌బీ, జానమ్మ, పుష్ప, అరుణ, మమత, నాగమణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

కేతేపల్లి : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని చీకటిగూడెం సర్పంచ్ కోట వెంకటేశ్వరరావు అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం చీకటిగూడెం గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలు తాగించడం ద్వారా పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఐకేపీ ఏపీఎం బి.యాదమ్మ, ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ కళావతి, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.


తిప్పర్తి మండలంలో తల్లిపాల ప్రాముఖ్యత వివరిస్తున్న సూపర్‌వైజర్ ఉపేంద్రమ్మ

అభివృద్ధికి నిధులు కేటాయించాలని ధర్నా


ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ టూటౌన్ : వార్డుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ డిమాండ్ చేశారు. 35వ వార్డులో డ్రైనేజీ నిర్మించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగువ కాలనీల నుంచి వచ్చే మురుగు 35వ వార్డులో నిలిచి దుర్వాసన వస్తోందని, మురుగు దిగువకు పోయేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ రమణాచారికి అందజేశారు. వీరెల్లి చంద్రశేఖర్, కౌన్సిలర్లు గుర్రం ధనలక్ష్మి వెంకన్న, రావిరాల పూజిత, బొజ్జ మల్లిక, నాయకులు బొజ్జ నాగరాజు, కంకణాల నాగిరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

‘కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలి’

చిట్యాల : ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో గెలిపించుకోవాలని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి దైద రవీందర్ అన్నారు. చిన్నకాపర్తి గ్రామంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కందాటి రమేష్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న, బోయపల్లి స్వామి, మామిడి నగేష్, బాజ నర్సింహ, శిరస్సు ఇద్దయ్య, నందిపాటి మహేష్, వరికుప్పల ఎల్లయ్య, ఉమర్, శ్రవణ్, మధు, సతీష్, నరేష్ పాల్గొన్నారు.

కస్తూరిబాలో కళాజాతా

మునుగోడు : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో సోమవారం పోలీసులు కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సీహెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైబర్ నేరాళ్లతో అనేక మంది ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. మోసపోయినవారు వెంటనే 1098 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. 100కి ఫోన్ చేసి ఎలాంటి ఆపదలో ఉన్న సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి ఎస్. సంధ్యారాణి, పోలీసు సిబ్బంది, కళాకారులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నకిరేకల్ : నకిరేకల్‌లోని ఏపీయం ఎయిడెడ్ ఉన్నత పాఠశాలకు చెందిన 1995–96 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత కందాళ పాపిరెడ్డి, నాటి ఉపాధ్యాయులను సత్కరించారు. ఉపాధ్యాయులు సంతోష్‌రెడ్డి, రామ్‌రెడ్డి, పోతుల వెంకటనారాయణ, పూర్వ విద్యార్థులు సంకోజు శ్రీను, రామలింగారెడ్డి, కృష్ణచైతన్య, ఉమాకాంత్, సిరిపురం శ్రీను, కోట సతీష్, సురేందర్, కృష్ణవేణి, సంధ్య, సుజాత, పార్వతి, కవిత ఉన్నారు.


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు